23-8-2005

ఆర్‌బిఐ/2005-06/135

డిబిఓడి. నెం. ఎఎమ్ఎల్. బి.సి. 28/14.01.001/2005-06

అన్ని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల

ప్రధాన కార్యనిర్వాహకులకు

(ఆర్ఆర్‌బిలు మినహాయించి)

ఆర్యా,

**నో యువర్ కస్టమర్(కెవైసి) మార్గదర్శకాలు -**

**యాంటి-మని లాండరింగ్(ఏఎమ్ఎల్) ప్రమాణాలు**

పై విషయానికి సంబంధించి మా సర్క్యులర్ (డిబిఒడి నెం. ఎఎమ్ఎల్‌బిసి 58/14.01.001/2004-05 తే. 29.11.2004) గమనించండి. అందులో ఖాతా తెరిచేప్పుడు ఖాతాదారు గుర్తింపు విధానం మరియు ఖాతాదారుగా స్వీకరించడానికి తగిన విధానం ఏర్పరచుకొనే తీరు వివరించడం జరిగింది. బ్యాంకును నష్టపరచగల ప్రమాదాన్ని సూచికగా చేసుకొని స్వల్ప, మధ్యస్త, అధిక సంకటం (రిస్క్) అనే ప్రాతిపదిక మీద వినియోగదారులను మూడు స్థాయిలలో వర్గీకరించుకోమని బ్యాంకులకు సూచించడం జరిగింది. **కెవైసి** మార్గదర్శకాల్లో కూడా సర్క్యులర్‌లో అనుబంధం-2 లో సూచించిన పత్రాలను ఖాతాదారు నుంచి సేకరించి చిరునామా, గుర్తింపు ధ్రువీకరించుకోమని కోరాం.

2. సర్క్యులర్‌లో గుర్తింపు, చిరునామా సాక్ష్యం గురించి కొంత మినహాయింపునకు ఆస్కారం కల్పించినా ఎంతోమంది, ప్రత్యేకించి నగర, గ్రామీణ అల్పాదాయవర్గాలవారు బ్యాంకులకు వారి గుర్తింపు, చిరునామాల పత్రాలను సంతృప్తికరంగా దాఖలు చేయలేకపోతున్నారన్నది మా దృష్టికి వచ్చింది. ఇది బ్యాంకింగ్ సేవలు వారికి అందుబాటు కల్పించలేకపోవడం అనే ఇబ్బంది కలగడానికి ఆస్కారమవుతుంది. అందువల్ల **కెవైసి** పద్ధతులను మరింత సులభీకరించి 50 వేల రూ. దిగువ మొత్తం ఉంచేవారికోసం ఏడాదిలో లక్ష రూ॥ల మొత్తం దాటని వారికోసం అనువర్తింపచేస్తున్నాం.

3. 29.11.2004 నాటి ఆర్‌బిఐ సర్క్యులర్‌లోని అనుబంధం-2లో పేర్కొన్న పత్రాలను సమర్పించకపోయినా బ్యాంకులు పేరా 2లో సూచించినట్లుగా ఖాతా తెరవవచ్చు. అయితే ఈ తరహా ఖాతాలకు ఈ క్రింది నిబంధనలను పాటించవలసి ఉంటుంది.

ఎ) **కెవైసి** పద్ధతులు పాటించిన మరొక ఖాతాదారు పరిచయం చేయాలి. సదరు ఖాతా

బ్యాంకులో కనీసం 6 నెలల క్రితం తెరిచి ఉండాలి. వారి లావాదేవీలు సంతృప్తికరంగా ఉండాలి. వినియోగదారు ఫోటోను, ఖాతా తెరిచే ప్రయోజనం, చిరునామాను పరిచయం చేసే ఖాతాదారు ధ్రువీకరించాలి.

**లేదా**

బి) ఖాతాదారు గుర్తింపు, చిరునామాకు సంబంధించి సంతృప్తికరమైన ప్రామాణిక పత్రం బ్యాంకునకు దాఖలు చేయాలి.

4. పై విధంగా తెరిచిన ఖాతాలలో వినియోగదారు ఎప్పుడయినా తన ఖాతా బ్యాలెన్సులను 50 వేల రూపాయలు దాటినా లేదా మొత్తం జమ ఖాతాలో లక్ష రూ. దాటినా **కెవైసి** విధానాలు పూర్తిగా పాటిస్తే తప్ప లావాదేవీలు అనుమతించరు. అందుకని ఖాతాదారు ఇబ్బంది పడకుండా ఉండాలంటే బ్యాలెన్స్ 40 వేల రూ.కు చేరగానే లేదా ఏడాదిలో మొత్తం జమ 80 వేల రూ.కు చేరగానే లావాదేవీలు నిలిచిపోకుండా మీవితె విధానాలకు సంబంధించిన అన్ని పత్రాలు బ్యాంకుకు సమర్పించాలి. లేకపోతే 50 వేల రూ. బ్యాలెన్సు ఉన్న అన్ని ఖాతాలు లేదా ఏడాదిలో లక్ష రూ. జమ ఉన్న, దాటిన ఖాతాల లావాదేవీలను నిలిపివేస్తారు.

5. 2.8.2005 నాటి సర్క్యులర్‌లో (డిబిఓడి నెం. ఎఎమ్ఎల్.బిసి 23/14.01.064/ 2005-006) ఖాతాలు తెరవడానికి **కెవైసి** ప్రమాణాలు తగ్గింపును సూచించడం జరిగింది. ఇది ప్రభుత్వం మంజూరు చేసిన నిధి జమ చేసుకొనే వరద బాధితులకు అమలు చేయడానికి మాత్రమే వర్తిస్తుంది. అయితే ఈ ఖాతాలను ఈ సర్క్యులర్ ద్వారా తెరిచిన ఖాతాలతో సమానంగా చూస్తారు. ప్రభుత్వం నుంచి మంజూరయిన నిధిని గరిష్ట బ్యాలెన్స్‌గా సదరు ఖాతాలకు అనుమతిస్తారు. అది 50 వేల రూ. పరిమితికి లోబడి ఉంటుంది. అధిక మొత్తాన్ని, మొత్తం జమలోని తొలి జమను తీసివేసి పరిగణిస్తారు.

6. బ్యాంకులు వారి శాఖలకు తక్షణం అమలుకు తగిన సూచనలు జారీ చేయాలి.

మీ విధేయుడు

**(ప్రశాంత్ శరణ్)**

చీఫ్ జనరల్ మేనేజర్